క్లుప్తంగా

వెండి దర్పణాల వితరణ



వెండి దర్పణాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేస్తున్న నంద, సునీత దంపతులు

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరాలయానికి మంగళవారం పట్టణానికి చెందిన నంద మెడికల్స్ అధినేత నంద(నరసింహులు), సతీమణి పాలకమండలి సభ్యురాలు కొండూరు సునీత దంపతులు, కడపకు చెందిన రెయిన్‌బో ఆస్పత్రి నిర్వాహకులు ఎం.శ్రీనివాసరావు దంపతులు రూ.1.12 లక్షలు విలువ గల 1.050 కిలోల బరువు గల వెండి దర్పణాన్ని అందజేశారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు దర్పణాన్ని స్వీకరించారు. స్వామి, అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ్, రమాప్రభ, లక్ష్మి, పసల సుమతి, ప్రత్యేక ఆహ్వానితులు జూలుగంటి సుబ్బారావు, చింతామణి పాండు, శ్రీదేవి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



వెండి దర్పణం అందజేస్తున్న దాతలు

కుష్టు వ్యాధిపై గిరిజనులకు అవగాహన



మాట్లాడుతున్న వైద్యాధికారి దివాకర్

బుచ్చినాయుడుకండ్రిగ: గాజులపెళ్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఆదిలక్ష్మయ్య గిరిజన కాలనీలో మంగళవారం వైద్యాధికారి దివాకర్, సీహెచ్‌ఓ వేంకటేశ్వర్లు కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు. అనుమానిత లక్షణాలు ఉంటే ఇంటి వద్దకు వచ్చే ఆశా కార్యకర్తలకు చూపించాలని తెలిపారు. కుష్టు వ్యాధి నివారణకు ఉచితంగా ఎండీటీ మందులను పంపిణీ చేస్తున్నామన్నారు. గ్రామ సచివాలయ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ జిల్లా మహిళా కార్యదర్శిగా శారదమ్మ



శారదమ్మ

బుచ్చినాయుడుకండ్రిగ: ఎస్టీయూ తిరుపతి జిల్లా కార్యవర్గంలో బుచ్చినాయుడుకండ్రిగ మండలానికి ప్రాధాన్యం కల్పించినట్లు ఎస్టీయూ మండల అధ్యక్షుడు రామచంద్రయ్య, కార్యదర్శి జగన్నాథం మంగళవారం తెలిపారు. అసోసియేట్ అధ్యక్షులుగా లక్ష్మయ్య, గుమ్మడి మురళి, అదనపు కార్యదర్శిగా దేవేంద్ర, మహిళా కార్యదర్శిగా చింతపూడి శారదమ్మ, సాంస్కృతిక కమిటీ కన్వీనరుగా పోలూరు జగన్నాథం ఎంపిక కాగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన యువశ్రీ మురళి రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎంపికయ్యారని తెలిపారు. వీరి ఎంపికపై మండల శాఖ హర్షం వ్యక్తం చేసింది.

క్వారీ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ



మాట్లాడుతున్న డీఆర్‌ఓ పెంచల కిషోర్

సత్యవేడు: పీవీపురం పంచాయతీలో సర్వే నెంబరు 137–1, 138–1, 2 సర్వే నెంబర్లలో 20 ఎకరాల భూమిలో క్వారీ ఏర్పాటుకు డీఆర్‌ఓ పెంచల కిషోర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇంజినీరు చంద్రమోహన్, రెవెన్యూ అధికారులు కలసి మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ ఎ.నాగమ్మ, సర్పంచ్ ఎ.పోలమ్మ ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. గ్రామస్తులు జయబాబురాజు, హేమచంద్రరాజు, ముకుందరాజు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు డీటీ రవిచంద్ర, ఆర్‌ఐ కిరణ్‌కుమార్, సర్వేయర్ ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

నేడు జగనన్నకు చెబుదాం

ఏర్పేడు: స్థానిక శివ ఇంగ్లిషు మీడియం పాఠశాలలో బుధవారం ఉదయం 10 గంటలకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ గిద్దయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, కలెక్టర్ లక్ష్మీ శ హాజరు కానున్నట్లు వివరించారు. ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవచ్చన్నారు. కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు హాజరు కావాలని సూచించారు.

కందాడులో రైతు భరోసా కేంద్రం శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



ఎండీపుత్తూరులో సచివాలయ భవన శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



జగనన్న పాలనలోనే గ్రామస్వరాజ్యం

- అట్టహాసంగా సచివాలయ, ఆర్బీకే, విలేజ్ క్లినిక్‌ల ప్రారంభోత్సవం
- వలంటీర్ల వ్యవస్థ ఏర్పాటుతో ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు
- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

ఏర్పేడు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కందాడులో నూతన సచివాలయం, రైతుభరోసా, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, ఎండీపుత్తూరులో సచివాలయం, విక్రుతమాలలో సచివాలయం, రైతు భరోసా, పల్లం, చింతలపాలెంలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనం, పంగూరులో సచివాలయ భవనం ప్రారంభోత్సవం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమైందన్నారు. ప్రజలకు చేరువలో సేవలు అందించడానికి గ్రామాల్లోనే సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌లు ఏర్పాటు చేసి తగినంత మంది ఉద్యోగులను నియమించిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి కుటుంబానికి సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. సీఎం జగనన్న పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు. కరోనా సమయంలో ప్రజలను పట్టించుకోని టీడీపీ, జనసేన, కాంగ్రెస్, బీజేపీ కండువాలు వేసుకున్న కొందరు మోసగాళ్లు ఎన్నికల సమయం దగ్గర పడగానే మాయమాటలు చెప్పేందుకు ప్రజల వద్దకు వస్తున్నారని, వారి బూటకపు మాటలు నమ్మవద్దని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను నెరవేరుస్తున్నట్లు వెల్లడించారు.

ఎమ్మెల్యేకు సన్మానం

మండలంలోని కందాడులో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని డీఎంఅండ్‌హెచ్‌ఓ శ్రీహరి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట డాక్టర్లు నాగరాజు, మధురిమ ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీదేవి, మోహనప్రియ, రుక్మిణి, లక్ష్మీప్రసన్న, బాలప్రసాద్ యాదవ్, గోపాలయ్య, మాజీ సర్పంచ్ వీరరాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్ధన్ యాదవ్, మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కరీముల్లా, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య, పార్టీ మండల అధికార ప్రతినిధి మునికృష్ణారెడ్డి, నాయకులు మునిరత్నంరెడ్డి, కందాటి ప్రభాకర్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, నాగరాజు, పరంధామరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రామయ్య ఆచారి, యల్లయ్య, గెరటారెడ్డి, యల్లప్పరెడ్డి, సుబ్రమణ్యం, ఢిల్లీ, బత్తెయ్య, రామ్మూర్తి, గురునాథం, కేశవులురెడ్డి, జీపీ యాదవ్, శేఖర్ రాజు, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం



ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా పలు ఆలయాల్లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మంగళవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అందులో భాగంగా నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ముఖద్వారం, వంటశాల, భరద్వాజతీర్థంలో సిమెంటురోడ్డు, ముత్యాలమ్మ కల్యాణ మండపాన్ని అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ముఖద్వారం, వంటశాల, భరద్వాజతీర్థం నుంచి లోబావి వరకు సిమెంటు రోడ్డు, అదేవిధంగా ముత్యాలమ్మ ఆలయ కల్యాణ మండపాన్ని సుమారు రూ.2 కోట్లతో ఆధునీకరణ చేశారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా సకల సౌకర్యాలతో కల్యాణ మండపాన్ని పూర్తి చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ్, మహీధర్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, రమాప్రభ, కొండూరు సునీత, లక్ష్మి, ప్రత్యేక ఆహ్వానితులు పాండు, శ్రీదేవి, ఆలయ అధికారులు, నాయకులు పగడాల రాజు, కంఠా ఉదయ్, నంద, భాస్కర్ ముదిరాజ్, రవి, వెంకటరమణనాయుడు, లక్ష్మీపతి, ముత్యాల కృష్ణ, ధన, కల్యాణ్, సునీతా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే జగనన్న ధ్యేయం



పథకాల లబ్ధిని వివరిస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి



కాట్రకాయలగుంటలో కరపత్రాలు అందజేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

ఏర్పేడు: మహిళా ఆర్థిక సాధికారితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అజెండా అని, అందులో భాగంగానే మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని వైఎస్సార్‌సీపీ రేణిగుంట మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కాట్రకాయలగుంట, ఎస్సీ కాలనీ, జంగాలపల్లిలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలను రుణ విముక్తులను చేసేందుకు సీఎం జగనన్న వైఎస్సార్ ఆసరా పథకానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. చంద్రబాబు నాయుడు గత సార్వత్రిక ఎన్నికలకు ముందు పసుపు–కుంకుమ ఆశ చూపాడన్నారు. అన్ని వర్గాలకు మేలు చేసే జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, సర్పంచ్‌లు బొర్రా నారాయణ, లక్ష్మీప్రసన్న, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్ధన్ యాదవ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కరీముల్లా, మండల అధికార ప్రతినిధి మునికృష్ణారెడ్డి, నాయకులు నాగార్జునరెడ్డి, మునిరత్నంరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కిరణ్ నాయుడు, వెంకటకృష్ణారెడ్డి, కుమార్‌రెడ్డి, పోలయ్య, మస్తాన్, గోపీరాయల్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు భూమి పూజ



భూమి పూజ చేస్తున్న వైఎస్‌ఆర్ సీపీ నాయకులు

నాగలాపురం: మేజర్ పంచాయతీ సాయి నగర్‌లో విద్యుత్ శాఖ ఏడీ కార్యాలయం నుండి నాగలాపురం చెన్నై మెయిన్ రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మాణం కోసం సర్పంచ్ చిన్నదొరై సుధా ఆధ్వర్యంలో మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం, మండల పరిషత్ నిధులతో 100 మీటర్లు పొడవైన రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్ సీపీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు, ఉప సర్పంచ్ సునీత హరిబాబు, వైస్ ఎంపీపీ కుమారి ఉదయ్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మెంబరు కులశేఖర్‌రెడ్డి, వార్డు మెంబరు ఉదయ్‌కుమార్, సచివాలయ కన్వీనర్ దేశప్పన్, స్కూల్ చైర్మన్ దేశన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం



సత్యవేడు: రాజగోపాలపురంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

సత్యవేడు: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష–2 వైద్య శిబిరాల్లో మెరుగైన వైద్యం అందుతోందని ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం రాజగోపాలపురంలో నిర్వహించిన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీడీఓ పరిశీలించారు. పాండూరు పీహెచ్‌సీ డాక్టర్ అనిత, తిరుపతి రుయా వైద్యశాల డాక్టర్లు లోకేష్‌ప్రసాద్(ఆర్థో స్పెషలిస్టు) చంద్ర (చిన్నపిల్లల వైద్యనిపుణులు) కలసి 356 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కంటి డాక్టర్ తేజస్వి 33 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రజిత, సూపర్‌వైజర్ రాణెమ్మ, ఏఎన్‌ఎం సుమతి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే మళ్లీ జగనన్న రావాలి



కొత్తకండ్రిగలో పర్యటిస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి

శ్రీకాళహస్తి: రాష్ట్రంలో సంక్షేమ పాలన కావాలంటే మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆదరించాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి అన్నారు. తొట్టంబేడు మండలంలోని కొత్తకండ్రిగలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరించారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఎమ్మెల్యేగా మధుసూదన్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ఉన్నం వాసునాయుడు, ఎంపీపీ నిర్మలమ్మ, వైస్ ఎంపీపీ గెరటారెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్న్‌షిప్‌కు ఎంపిక

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం జేకేసీ ఆధ్వర్యంలో ఇంటర్న్‌షిప్ ఎంపిక కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా బెంగళూరుకు చెందిన జాయిన్ ది డాట్ ఫౌండేషన్ అధ్యక్షుడు ధనుంజయ్ బృందం విద్యార్థులకు అర్హత పరీక్షలు నిర్వహించి, ఎంపికైన వారికి నైపుణ్యాలపై ఏడాది పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. అనంతరం సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపిక అయ్యేలా చేస్తారు. ఈ సందర్భంగా ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థినులకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాజశేఖర్, వైస్ ప్రిన్సిపల్ దీనదయాల్, జేకేసీ ఆర్డినేటర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు

ఘన నివాళి



నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం కె.నారాయణస్వామి

సత్యవేడు: ప్రింట్ మీడియా మాజీ విలేకరి మెయ్యప్పన్ తల్లి మోహనమ్మ సోమవారం రాత్రి మృతి చెందారు. మగళవారం ఉదయం డిప్యూటీ సీఎం కెనారాయణస్వామి ఆమె పార్థివ దేహంపై పూలు ఉంచి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే హెచ్.హేమలత, మాజీ ఎమ్మెల్యే సురాజ్, ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కూడా వేర్వేరుగా నివాళులర్పించారు.

గంగ నీటి కోసం డీఈ కార్యాలయం ముట్టడి



నిరసన తెలుపుతున్న రైతులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలకేంద్రంలోని తెలుగుగంగ డీఈ కార్యాలయాన్ని మంగళవారం కుక్కంబాకం గ్రామానికి చెందిన రైతులు పంటలకు సాగునీటి కోసం ముట్టడించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కుక్కంబాకం గ్రామంలోని 7 చెరువుల్లో నీరు లేక పోవడంతో 1000 ఎకరాల్లోని పంటలు ఎండి పోతున్నాయని తెలిపారు. పంటలు చివరిదశకు చేరుకుందని, నీటి కోసం నానా అవస్థలు పడుతున్నామని వాపోయారు. గంగనీటిని చెరువుకు వదిలితే పంటలు పండుతాయని, లేకుంటే అప్పులు చేసి పెట్టిన పంటలు ఎండిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం డీఈ పెంచలయ్యకు వినతిపత్రాన్ని అందించారు. దీనిపై స్పందించిన డీఈ పెంచలయ్య మాట్లాడుతూ కండలేరు డ్యాంలో నీరు లేక పోవటంతో గంగనీటిని ఆపేశారని, ఈఈతో మాట్లాడి నీటిని చెరువులకు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

అట్టహాసంగా అంకురార్పణ పూజలు



ఆలయాల్లో చేస్తున్న పూజలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధ ఆలయాల్లో మంగళవారం కుంభాభిషేక అంకురార్పణ పూజలు జరిగాయి. అందులో వేయిలింగాల కోనలోని మార్కండేయతీర్థం, పట్టణంలోని దుర్గేశ్వరాలయం, ఈటీసీ సెంటర్ వద్ద గల శివాలయంలో ఈ పూజలు జరిగాయి. వేదమంత్రోచ్ఛరణల మధ్య ఈ పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. కార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ నివేదిక వెల్లడి



సామాజిక తనిఖీ సభలో మాట్లాడుతున్న పీడీ శ్రీనివాస ప్రసాద్

నాగలాపురం: ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం 2022–23 సంవత్సరపు జాతీయ ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమాన్ని పీడీ శ్రీనివాస ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు వారికి నిర్దేశించిన లక్ష్యాలను మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు సంబధించి సీసీ రోడ్లు, ఇంకుడు గుంతలు, ప్లాంటేషన్ తదితర పనులకు సంబంధించి రూ.8.71 కోట్లు ఖర్చుకు రూ.24,000 రికవరీ చేసినట్లు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు మార్చి 31వ తేదీ లోపు లక్ష్యాన్ని పూర్తి చేయకపోతే ఏప్రిల్ నెలలో తప్పక తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవీఓ భాగ్యలక్ష్మి, జిల్లా అంబుడ్స్‌పర్సన్ రాశయ్య నాయుడు, ఎంపీడీఓ పీఎంకే బాబు, స్థానిక సర్పంచ్ చిన్నదొరై సుధా, జెడ్పీటీసీ సుమతి మహేష్ రెడ్డి, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు దోహదపడదాం



పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న కేశవులు, విద్యార్థులు

ఏర్పేడు: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుదామని సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కేశవులు అన్నారు. మంగళవారం మండలంలోని బత్తెనయ్య ఎస్టీకాలనీ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని సూచించారు. అడవులు నరికివేతకు గురికాకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ ప్రతినిధి చాంద్‌బాషా, ఉపాధ్యాయుడు మురళి, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లోమౌలిక వసతుల కల్పన



ఇరుగుళంలో నూతన సీసీ రోడ్డు



దాసుకుప్పంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు

సత్యవేడు: గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పనకు వైఎస్ఆర్ సీపీ ప్రాధాన్యం ఇస్తోందని మండల కన్వీనర్ కె.సుశీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 15వ ఫైనాన్స్ మండల గ్రాంటు నిధులతో దాసుకుప్పంలో రూ.5 లక్షలతో 127 మీటర్ల సిమెంటు రోడ్డు, ఇరుగుళంలో రూ.9 లక్షలతో 224 మీటర్ల సిమెంటు రోడ్డు నిర్మించినట్టు ఆయన తెలిపారు. సిమెంటు రోడ్డు పనులను ఏఈ దేవిప్రసాద్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు రమణయ్యార్తి, యూ.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలంకరణ పరిశీలన

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో త్వరలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని విద్యుత్‌దీపాలంకరణ చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఈఓ కేఎస్‌రామారావు పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని సూచించారు.

దీపాలంకరణను పరిశీలిస్తున్న ఈఓ రామారావు



సత్తా చాటిన ఎంజీఎం విద్యార్థులు



సత్తా చాటిన ఎంజీఎం విద్యార్థులు

శ్రీకాళహస్తి: జేఈఈ మెయిన్స్ సీజన్–1లో పట్టణానికి చెందిన ఎంజీఎం జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. జనవరిలో నిర్వహించిన జాతీయ స్థాయి జేఈఈ మెయిన్స్ ఎంట్రన్స్ పరీక్షల్లో సెషన్–1లో ఎన్‌టీయే ఫలితాల్లో అత్యధిక పర్సంటైల్ సాధించి శ్రీకాళహస్తి పట్టణంలోనే మొదటిస్థానం కైవసం చేసుకున్నారు. వారిలో వినయ్, యుగంధర్‌రెడ్డి, మేఘన, వినీషా, హేమంత్, మునిసాయి కుమారి అర్హత సాధించారు. వీరిని ఎంజీఎం విద్యాసంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ అభినందించారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి

నారాయణవనం: ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకలను చేరవేయడంలో, చేసిన పనుల ఫైనల్ బిల్లుల చెల్లింపుల్లో ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు చొరవ తీసుకుని పరిష్కరించాలని పలువురు సభ్యులు కోరారు. మంగళవారం ఎంపీపీ దివాకర్‌రెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో శాఖల వారీగా సమీక్షించారు. పేదలందరికీ ఇళ్ల పథకంలో పేదలకు ఒక లేఅవుట్‌లో స్థలాన్ని కేటాయిస్తే మరో లేఅవుట్‌లో మ్యాపింగ్ కావడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, వీరందరికీ పట్టాను రిజిస్ట్రేషన్ జరిగేలా చూడాలని పలువురు సభ్యులు కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టిక ఆహారాన్ని విక్రయిస్తున్నారని, కార్యకర్తలు సమయపాలన పాటించడం లేదని ఎంపీపీ దివాకర్‌రెడ్డి ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌ను ప్రశ్నించారు. పాఠశాలలకు అనుబంధంగా కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మతులకు నివేదికలను సిద్ధం చేయాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టాలని, నాడు–నేడు ఫైనల్ బిల్లుల చెల్లింపులకు అధికారులు చొరవ తీసుకోవాలని సభ్యులు కోరారు. మండలంలో ఉద్యానవన పంటలను ఈనెల 15 లోపు ఈక్రాప్‌లో నమోదు చేసుకోవాలని, మామడి ఎగుమతులకు, పొరుగు రాష్ట్రాలలో విక్రయించడానికి రైతులు అరణ్యకండ్రిగ సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని హార్టీకల్చర్ అధికారి సాయి సౌజన్య తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు సుమన్‌కుమార్ మాట్లాడుతూ అందరూ కలిసి వస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. సమావేశాలకు ప్రోటోకాల్ విధిగా పాటించాలని, సభ్యులు కాని వారిని ఎలా అనుమతిస్తారని ఆయన అధికారులను ప్రశ్నించారు. దీంతో సమావేశం రాజయకీయ చర్చా వేదికగా మారింది. ఎంపీడీవో కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు హేమమ్మ, శివశంకర్, డీసీసీబీ డైరెక్టర్ ఊరప్ప, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.